RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

శని వారం
22-04-2023
సంపుటి - 08,
సంచిక - 302
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## విదేశాలకు వెళ్లే వారికి అండగా పోలీస్ శాఖ

మోసాలకు గురికాకుండా చర్యలు ● వలస కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి ● సమావేశంలో డిజిపి అంజనీకుమార్ వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్21(సమసమాజం):** ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై విదేశాలకు వెళ్లే వారు ఏవిధమైన మోసాలకు గురికాకుండా తెలంగాణా పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపట్టిందని డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'విదేశాలకు వెళ్లే వలస కార్మికులు, ఉద్యోగుల భద్రతా, క్రమబద్ధీకరణ-పోలీస్ శాఖ చేపట్టాల్సిన చర్యలు' అనే అంశంపై డీజీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక చర్చ చేపట్టారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై విదేశాలకు వెళ్లే వారు ఏవిధమైన మోసాలకు గురికాకుండా తెలంగాణా పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపట్టిందని డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి భారత విదేశీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఔసాఫ్ సయీద్, ఇమ్మిగ్రంట్స్ ప్రొటెక్టర్ జనరల్ జాయింట్ సెక్రెటరీ బ్రహ్మ కుమార్, అండర్ సెక్రెటరీ


3వ పేజీలో...

## గజ్వేల్ అభివృద్ధి 60 ఏళ్ల ముందుకు



గతంలో ఎప్పుడూ లేనంతగా పురోగతి
7వేల ఎకరాల నుంచి 17 వేలకు సాగు
గజ్వేల్ ఆత్మీయ సమ్మేళనంలో హరీష్ రావు

**సిద్దిపేట,ఏప్రిల్21(సమసమాజం):** గతుకుల గజ్వేల్‌ను బతుకుల నిలయంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధి చెందిందో.. లేదో.. గుండె మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. ఎవరైనా గజ్వేల్‌కు ఏం చేశారని అడిగితే సీఎం కేసీఆర్ అన్ని చేశారని చెప్పాలన్నారు. 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని 6 సంవత్సరాలలో చేసి చూపాడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. గజ్వేల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్


3వ పేజీలో...

## సోషల్ మీడియాలో చల్లమల్ల చిల్లర రాజకీయాలు



కాంగ్రెస్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి పై పలు వార్తా కథనాలు రాసినందుకు ఎడిటర్ పృద్విరాజ్ పై పగబట్టి తన అనుచరులతో **"వసూళ్ల రాజా"** పేరుతో అభ్యంతరకర పోస్టులు పెట్టించి వేదించే ప్రయత్నం అత్యంత హేయమైన చర్య. డబ్బుల కోసం బ్లాక్‌మేల్ అంటూ ఎడిటర్ పృద్విరాజ్ వ్యక్తుత్వాన్ని దెబ్బతీసే విధంగా, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, దాడులు చేస్తాం, చంపుతాం అంటూ తన అనుచరులతో సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టించి బయబ్రాంతులకు గురి చేస్తున్నారు. నాకు ఎలాంటి హాని జరిగినా "పూర్తి బాధ్యత చల్లమల్ల కృష్ణారెడ్డి దే".

### నన్ను వేదిస్తే !..

తగిన గుణపాఠం తప్పదు

గతంలో ఓ పొలిటీషియన్ కూడా ఇలానే తన అనుచరులతో పోస్టులు పెట్టించి వేదింపులకు, ఇబ్బందులకు గురి చేశాడు. అందుకే తనకు తగిన షాస్తి జరిగింది. నన్ను వేదిస్తే ఏ వ్యక్తి కూడా బాగుపడరు. ఇది నా జీవితంలో నిజమైంది.

: పృద్విరాజ్.జి, ఎడిటర్

**సమ సమాజం దిన పత్రిక ఎడిటర్ పృద్విరాజ్ పై చల్లమల్ల కృష్ణారెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని టి.ఎం.డబ్ల్యూ.జె.ఎఫ్, జె.ఈ.ఎఫ్.టీ జర్నలిస్టు సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం !.**

తమపై వచ్చిన వార్తా కథనాలపై అభ్యంతరాలు ఉంటే కండించండి లేదా నేరుగా ఎడిటర్‌కు ఫోన్ చేసి తమ వివరణను తెలపండి అని గతంలోనే తెలిపాం. కాని తెలిసి, తెలియని రాజకీయాలు చేస్తూ నవ్వుల పాలు కాకండి చల్లమల్ల కృష్ణారెడ్డి గారు. జర్నలిస్టుల దగ్గర అహాన్ని చూపిస్తే సాధించేది ఏమి ఉండదు. ఇప్పటికైనా గ్రహించండి. ఈ పోకడలను మానుకోండి.



పెట్టుబడిదారులు, బడాబాబులు డబ్బు రాజకీయాలు చేయాలని చూస్తే సహించేది లేదు. ఓట్లను కొనుగోలు చేసి గద్దెనెక్కాలని కుహన రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకున్నైనా వదిలేది లేదు. నా మునుగోడు నియోజకవర్గం కోసం ఎన్ని అడ్డంకులు శృష్టించినా, ఎన్ని అబండాలు మోపినా.. మా కలం ఆగదు.

## పవిత్రతకు ప్రతిరూపం రంజాన్

### నియమబద్ధ జీవితానికి ప్రత్యక్ష రూపం

**హైదరాబాద్,ఏప్రిల్21(సమసమాజం):** నియమబద్ధ జీవితానికి రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రతక్ష్య ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి పవిత్రమైన ఈ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగుస్తుంది. పవిత్ర రంజాన్ సందర్భంగా నెలరోజులపాటు కఠిన ఉపవాసదీక్ష చేసి ముగించడం ఓ అరుదైన పవిత్ర కార్యక్రమం. ఇది కేవలం ముస్లిం మతంలోనే ఉంది. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించు


3వ పేజీలో...

### ఆ పరీక్షలను వారమైనా వాయిదా వేయాలి: ప్రవీణ్




**హైదరాబాద్,ఏప్రిల్21(సమసమాజం):** టిఎస్‌పి డిసిఎల్ పరిధిలో ఏప్రిల్ 30 ఆదివారం రోజున జరగబోతున్న జెఎల్ఎం, ఎఇ పరీక్షలను ఒక వారమైనా వాయిదా వేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఒకేరోజున ఒక అభ్యర్థి నాలుగు పరీక్షలు ఎట్ల

3వ పేజీలో...

### పేపర్ లీకేజీ కేసులో మరో కీలక రిణామం మరో ఇద్దరు అరెస్ట్




**హైదరాబాద్,ఏప్రిల్21(సమసమాజం):** టొఎస్‌పిఎస్ పేపర్ లీకేజీ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. మహబూబ్ నగర్ చెందిన మైసయ్య, జనార్దన్ లను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ప్రవీణ్, రాజశేఖర్, రేణుక ఆమె భర్త డాక్వా నాయక్ ఉన్నారు. రేణుక భర్త డాక్య దగ్గర ఏఈ


3వ పేజీలో...

## హైదరాబాద్‌లో నరబలి కలకలం

### బాలుడిని తీసుకెళ్లి హత్యచేసిన హిజ్రా

హిజ్రా ఇంటిని ధ్వంసం చేసిన బంధువులు
నరబలి కాదు..హత్య అని తేల్చిన పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్21(సమసమాజం):** హైదరాబాద్‌లో అబ్దుల్ వాహీద్ అనే బాలుడి నరబలి అంటూ వచ్చిన వార్తలు సరికాదని, అది ఓ మర్డర్ అని డీసీపీ శ్రీనివాసరావు వివరించారు. బాలుడు మిస్ అవగానే సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గాలింపు మొదలుపెట్టామని, బాలుడిని చంపేసినట్లు గుర్తించామని వెల్లడించారు. ఇమ్రాన్ అనే ట్రాన్స్


3వ పేజీలో...

## బాలుడి హత్యపై మంత్రి దిగ్భ్రాంతి

### అన్ని చర్యలు తీసుకుంటామన్న తలసాని



**హైదరాబాద్,ఏప్రిల్21(సమసమాజం):** నగరంలోని సనత్‌నగర్‌లో ఎనిమిదేళ్ల బాలుడి మృతిపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. బాలుడి మృతి చాలా బాధాకరమని ఆవేదన చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రి పోలీసుల అధికారులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. దోషులు ఎంతటి వారైనా చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. సనత్‌నగర్‌లోని అల్లాఉద్దీన్ కోటికి చెందిన అబ్దుల్ వాహిద్ దారుణ హత్యకు గురయ్యాడు. అమావాస్య వేళ బాలుడిని ఇమ్రాన్ అనే హిజ్రా బలి ఇచ్చినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. గతరాత్రి ఓ ప్రాంతంలో క్షుద్రపూజలు జరిగినట్లు గుర్తించారు. పక్కనే ఉన్న నాలా సమీపంలో బాలుడి మృతదేహం లభ్యమైంది. దీంతో హిజ్రానే బాలుడిని చంపాడంటూ కోపంతో ఊగిపోయిన స్థానికులు హిజ్రా ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేశారు. స్థానికుల ఆందోళనతో సనత్‌నగర్‌లోని అల్లాదున్ కోటి ఏరియాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సంపాదకీయం

# కార్పోరేట్లపై ఉన్న ప్రేమ రైతులపై ఏదీ!

మనదేశంలో కార్పోరేట్ రంగాలకు ఇస్తున్న ప్రోత్సాహకాలు అన్నం పెడుతున్న రైతులకు ఇవ్వడం లేదు. వారిని బిచ్చగాళ్లుగా చూస్తూ చేతులు విదిలిస్తున్నాం. బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. కార్పోరేట్ కంపెనీల యాజమాన్యాలతో రాసుకు పూసుకు తిరుగుతున్న ప్రభుత్వాధినేతలు అందులో పైసవంతు విలువ రైతులు ఇవ్వడం లేదు.అన్నదాతల విషయంలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉండడంతో మనదేశంలో తిండి గింజలను అధికదరలకు పెట్టి కొనుక్కుంటున్నాం. నిరంతరం శ్రమించినా వారికి అప్పులు మిగులుతున్నాయి. ఆస్తులు కరుగుతున్నా..కష్టాల నుంచి బయటపడడం లేదు. కార్పోరేట్లు చేస్తున్న దేమిటో.. వీరు చేయలేనిదేమిటో ప్రభుత్వాలు గుర్తించాలి. స్వాతంత్ర్యం లభించి ఏడు దశాబ్దాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశ ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయ రంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. నిజానికి దేశ ఆర్థిక చోదక శక్తిగా రైతులు ఉంటున్నారు. అన్నదాతలు వ్యవసాయం బంద్ చేస్తే కార్పోరేట్ కంపెనీలు కూడా మూతపడాల్సిందే. అలాటి వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసు కోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా వరి, గోధుమలు, జొన్న, మక్కజొన్న ,కందులు, మిరప, మినుములు, పెసర వంటి అనేక పంటల ను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు.ఇతర దేశాలనుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆపడంతో పాటు..మన రైతును అవసరమైన పంటలు పండించేలా ప్రోత్సహించాలి. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుంది. పంటల విధానంలో మార్పులు రావాలని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించి, అనుబంధ రంగాలను అభివృద్ది చేస్తే దేశానికి, ప్రపంచానికి అన్నం పెట్టే స్థోమత మన అన్నదాతలకు ఉంది. అనేక ఛోటామోటా కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు, పంటల కొనుగోళ్ల సమస్యలకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్య విప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకో వాల్సిన తరుణంలో వారి జీవితా లతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని చెబుతున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. అయితే ధాన్యం కొనుగోళ్ల వ్యవహారన్ని పక్కన పెట్టిన పాలకులు దీనిపై రాజకీయం చేస్తున్నారు. ధాన్యం విషయంలో అవసరమైతే రైతులను చైతన్యం చేయాలి. ఏ పంటలు వేయాలో తెలియ చేయాలి. పండిన పంటలను కొరుగోలు చేయడం..వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే యంత్రాంగం అసవరం. కానీ అందుకు

భిన్నంగా రాజకీయ చేయడం వల్ల నష్టపోయేది ప్రజలే అని గ్రహించాలి. పోటాపోటీ ధర్నాలు,ర్యాలీలు, విమర్శలతో రాజకీయ లబ్ది పొందగలమేమో కానీ రైతుల సమస్యలను మాత్రం పరిష్కారం కావు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్రప్రభుత్వాఌ కేంద్రంపైనా..కేంద్రం రాష్ట్రాలపైనా నిందలు వేసి తప్పించుకోవడం సరికాదు. ఇది ప్రభుత్వం.. పార్టీల మధ్య పోరాటం కాదని గుర్తించడం లేదు. ఇది ప్రభుత్వాల మధ్య యుద్ధం మాత్రమే కాగలదు. రైతు పండించిన పంట కల్లాలు, మార్కెట్ యార్డులు, చివరకు రోడ్లపై కూడా ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తుంది.. కానీ, గిట్టుబాటు ధర చెల్లించి రైతు నుంచి పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వాలు పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్న తీరు దారుణం కాక మరోటి కాదు. వడ్లు పండించాలని ఒకరు, పండించవద్దని మరొకరు.. ఇలా రైతులను గందరగోళంలోకి నెట్టేస్తున్నారు.. పంట దిగుబడులు పెరగడం ఒక కారణం అయితే.. ఆ స్థాయిలో కొనుగోళ్లు జరగకపోవడమే సమస్యకు అసలు కారణంగా మారింది. దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురియడంతో..సాగు విస్తీర్ణం పెరగడం, పుష్కలంగా పంట పడుతోంది.. ఇక, వరి పెద్ద మొత్తంలో సాగు చేస్తున్నారు.. సాధారణంగా వడ్లను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తూ వస్తుంది. వరి పండే రాష్ట్రాల నుంచి వాటిని కొనుగోలు చేసి అవసరం ఉన్న రాష్ట్రాలకు సరఫరా చేయడం వారి బాధ్యత..ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. వీటిని అధ్యయనం చేయడం..నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా సమగ్ర పంటల విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలా చేస్తే తప్ప దేశంలో ఆహారధాన్యాల కొరత రాదు. ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి.

# రైతన్నల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

రైతుబంధు, రైతు బీమా, పంటలకు గిట్టుబాటు ధరలు ● వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇంద్రకరణ్



నిర్మల్,ఏప్రిల్21(సమసమాజం): దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఆర్థికంగా ఆదుకోవడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. రైతుబంధు, రైతు బీమా, పంటలకు గిట్టుబాటు ధర, నిరంతర కరెంట్ సరఫరా, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులను అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు.రైతులకు కోసం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం రాజురా గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ధాన్యం కొనుగోలు జరగలేదని, కేసీఆర్ సీఎం అయ్యాకే ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రూ. 1.30 కోట్ల వ్యయంతో రాజురా గ్రామంలో నిర్మించిన 33/ఐ÷ఎ విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. గతంలో లో వోల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోయేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక 24 గంటల నిరంతర నాణ్యమైన కరెంట్ సరాఫరా చేయగలుగుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ పథకం శుద్ధి చేసిన నల్లా నీటిని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మిరెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షసాధింపు కోసమే ఫ్లెక్సీలపై నిషేధం



## అధికారంలోకి రాగానే జివో ఎత్తేస్తాం
## యువగళం పాదయాత్రలో లోకేశ్ హామీ

కర్నూలు,ఏప్రిల్21(సమసమాజం): ముఖ్యమంత్రిగా జగన్ కొత్తగా ఉద్యోగాలి వ్వకపోగా.. ఫ్లెక్సీ ప్రింటింగ్‌పై నిషేధం విధిస్తూ జీవోలు తెచ్చి లక్షలాది మంది పొట్టగొట్టే ప్రయత్నం చేశారని టీడీపీ యువనేత నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా యువనేతను ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. ఫ్లెక్సీ ప్రింటింగ్‌పై నిషేధం విధిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం. 65, 75లను రద్దు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఫ్లెక్సీలు ప్రింట్ చేస్తున్నట్లు తెలిపారు. తాము ముద్రించే ఫ్లెక్సీలు 180 మైక్రాన్‌ల పరిమాణంలో ఉంటాయని.. అలాగే ఫ్లెక్సీ ప్రింటింగ్ వృత్తిని కుటీర పరిశ్రమగా గుర్తించి.. ప్రభుత్వ రాయితీలు అందించాలని యువనేతను అభ్యర్థించారు. ముఖ్యమంత్రిగా జగన్ కొత్తగా ఉద్యోగాలివ్వకపోగా.. ఫ్లెక్సీ ప్రింటింగ్‌పై నిషేధం విధిస్తూ జీవోలు తెచ్చి లక్షలాది మంది పొట్టగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు కోసం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఫ్లెక్సీలను బ్యాన్ చేయడం దారుణం అని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఫ్లెక్సీలను నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. నిబంధనలకు లోబడి ఏర్పాటు చేసుకునే ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్లకు సహకారం కూడా అందించనున్నట్లు నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

## అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన రాష్ట్రప్రభుత్వానికి
# కృతజ్ఞతా సభ

దళిత,గిరిజన సంఘాల ఆధ్వర్యంలో 13న నిర్వహణ

హైదరాబాద్,ఏప్రిల్21(సమసమాజం): రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ మే 13 న దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో దళిత ,గిరిజన సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను అమలుచేసి చూపించడంతో పాటు ఆయన కలలను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు తెలంగాణ ప్రభుత్వం ఆత్మగౌరవం దక్కించిందన్నారు. ఆర్టికల్-3 ఆధారంగా తెలంగాణ ఏర్పడిందని, అందుకు కృతజ్ఞతగా సీఎం కేసీఆర్ దేశంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. ఈ విగ్రహం దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నదని వెల్లడించారు. మే 13 న సభాస్థలం వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్ కు బాసటగా నిలువాలని కోరారు. ఎక్కడా లేని విధంగా రాజకీయాలకు అతీతంగా దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. దళిత వర్గాల్లో ఆర్థికవికాసానికి 'దళిత బంధు'పథకాన్ని ప్రవేశ పెట్టి 10 లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రాజీవ్ సాగర్ సహా పలువురు దళిత గిరిజన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాల్లో రంజాన్ వేడుకలు

## భారత్‌లో శనివారం రంజాన్



న్యూఢిల్లీ,ఏప్రిల్21(సమసమాజం): గల్ఫ్ దేశాల్లో రంజాన్ పర్వదిన వేడుకులు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. గురువారం నెలవంక కనిపించడంతో శుక్రవారం పండుగ నిర్వహిస్తున్నారు. అయితే, మనదేశంలో శు క్రవారం నెలవంక కనిపిస్తే శనివారం రంజాన్ పండుగ జరగనుంది. లేకపోతే.. ఆదివారం పండుగ జరుగుతుందని ముస్లిం పెద్దలు ప్రకటించారు. శుక్రవారం నెలవంక దర్శనమిస్తే.. శనివారం రమదాన్ పండుగ జరుపుకోవాలని.. లేకపోతే.. ఆదివారం పండుగను నిర్వహించుకోవాలని రుహియతే హిలాల్ కమిటీ (నెలవంక నిర్ధారణ కమిటీ )ప్రతినిధి ముఫ్తీ మహ్మద్ ఖలీల్ అహ్మద్ వెల్లడించారు. రుహియతే హిలాల్ కమిటీ శు క్రవారం సాయంత్రం 7 గంటల వరకు దీనిపై స్పష్టతనిస్తుందని, దాని ప్రకారం పండుగ జరుపుకోవాలని ఆయన ముస్లింలకు సూచించారు.దిలాఉంటే.. ఇస్లాంలో రంజాన్ మాసం చివరి శుక్రవారానికి ఎక్కువ ప్రధాన్యం ఇస్తారు. ఈ రోజు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు పొందుతారు. జుమ్మతుల్ విదాను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అన్ని మసీదుల వద్ద ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా మక్కా మసీదు, పబ్లిక్ గార్డెన్స్‌లోని రాయల్ మసీదులో జుమ్మతుల్ విదా ప్రార్థనలకు ఏర్పాట్లు చేసినట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. దీంతోపాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని మసీదు పరిసరాలను కూడా శుభ్రం చేసినట్లు తెలిపారు. రంజాన్ పండుగ నేపథ్యంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ఈద్గాలలో సామూహిక ప్రార్థనల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గురువారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసీవుల్లా ఖాన్ వెల్లడించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈద్గాలలో కూడా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# సచివాలయంలో సివిల్ సర్వీసెస్ వేడుకలు



## సకాలంలో ప్రభుత్వ సేవలు అందించాలి
## ఉద్యోగులకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ పిలుపు

అమరావతి,ఏప్రిల్21(సమసమాజం): రాష్ట్ర సచివాలయంలో 16వ సివిల్ సర్వీసెస్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సమాజంలో పేదరిక నిర్మూలనకు సత్వర నిర్ణయాలు,ఫలితాల సాధన, పౌరులకు సకాలంలో సేవలందించడమే లక్ష్యంగా సివిల్ సర్వెంట్లందరూ పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,సిసిఎల్ఏ జి.సాయి ప్రసాద్ పిలుపునిచ్చారు. జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో 16వ సివిల్ సర్వీసెస్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నసాయి ప్రసాద్ మాట్లాడుతూ 1947లో ఢిల్లీలోని మెట్‌కాఫ్ హౌస్‌లో అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్‌లను ఉద్దేశించి స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగించిన రోజు జ్ఞాపకార్థం ఏప్రిల్ 21 తేదీని జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతోందని తెలిపారు. అంతేగాక దేశంలోని వివిధ పబ్లిక్ సర్వీసెస్ విభాగాల్లో నిమగ్నమైన ఉన్నఅధికారుల పనిని గుర్తించేందకు ప్రతి యేటా జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్నిజరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు.పౌర సేవకులు దేశం యొక్క పరిపాలనా యంత్రాంగాన్ని సమిష్టిగా మరియు పౌరులకు సేవ చేయాలనే అంకిత భావంతో నడపాలనేది కూడా ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.సివిల్ సర్వెంట్స్ అంటే వివిధ విభాగాల్లో లేదా ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న పౌర సేవకులు దేశ పరిపాలనా వ్యవస్థకు మూలస్తంభాలుగా వ్యవహరిస్తారు. సివిల్ సర్వీసెస్ దినోత్స వం సందర్భంగా పౌరులకు సకాలంలో మెరుగైన సేవలు అందించేందుకు మనకు మనం పునరింకితులు కావాల్సిన అవసరం ఉందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ పేర్కొన్నారు.ముఖ్యంగా మనం ఎవరి కోసం పనిచేస్తున్నామో వారికి సకాలంలో సత్వర సేవలు అందించడం ద్వారా వారికి మేలు చేకూర్చాలని అన్నారు.ప్రజల కోసమే పరిపాలన అనేది దృష్టిలో పెట్టుకుని వివిధ సమస్యలపై పౌరులు తరచు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సమస్యలను పరిష్కరించి సత్వర సేవలు అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.పౌరులకు ఏవిధంగా సులభంగా సేవలు,పాలన అందించాలనే దానిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్పి సిసోడియా స్వాగతోపన్యాసం ఇస్తూ వలస పాలన అనంతరం స్వాతంత్ర్యం వచ్చి 76 వసంతాలు పూర్తయినా ఇంకా దేశం అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ ముందుకు వెళుతోందని పేర్కొన్నారు.ముఖ్యంగా పేదరిక నిర్మూలన,ఆహార సమృద్ధి,అణు ఇంధనం, అంతరిక్ష పరిసోధన,శాస్త్ర సాంకేతికత వంటి అనేక రంగాల్లో ఘననీయమైన అభివృద్ధిని సాధించామని తెలిపారు.పౌరులకు సకాలంలో తగిన మెరుగైన సేవలందించేందుకు మనం అందరం పునరంకితం కావాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు.కావున ప్రతి ఉద్యోగి వారి ఉద్యోగానికి తగిన న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ గత 50 ఏళ్ళుగా దేశవ్యాప్తంగా జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందని చెప్పారు.ఇంకా ఈసమావేశంలో బిసి సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి,ఐఏఎస్ అధికారులు బాబు ఎ,హెచ్.అరుణ్ కుమార్,వీరపాండ్యన్,బసంత్ కుమార్ తో పాటు సచివాలయ వివిధ విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న వారందరితో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భాంగా ప్రతిజ్ఞ చేయించారు.

# వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం

## తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సమసమాజం): వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి మందస్తు బెయిల్ ఇస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు అదేశాలపై స్టే ఇస్తే అవినాష్‌ను సీబీఐ అరెస్ట్ చేస్తుందని ఆయన తరుపు లాయర్లు వాదించారు. దీంతో అవినాష్ రెడ్డిని ఏప్రిల్ 24 సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దన్న సుప్రీంకోర్టు ఆ రోజున అన్ని విషయాలు పరిశీలిస్తామని విచారణను వాయిదా వేసింది. ఈ నెల 25 వరకూ అవినాష్‌ను అరెస్ట్ చేయొద్దంటూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను వివేకా కుమార్తె డాక్టర్ సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చింది. వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐపై ఎటువంటి ఆంక్షలూ లేకుండా స్వేచ్ఛగా దర్యాప్తు చేయనివ్వాలంటూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని ఈ నెల 25 వరకు అరెస్ట్ చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్ట్ స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే శుక్రవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం అన్ని విషయాలు పరిశీలిస్తామని కోర్ట్ వెల్లడించింది. దర్యాప్తు పూర్తయిన తర్వాత కోర్టులో విచారణ సమయంలో చేపట్టాల్సిన అంశాలను బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పరిగణలోకి తీసుకోవడం సరికాదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కేసులోని మెరిట్స్ ప్రకారం లేవు. హత్య కేసు దర్యాప్తుపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరించింది. హత్య వెనుక ఉన్న విస్తృత కుట్రకోణాన్ని బయటపెట్టాలని సుప్రీంకోర్టు సీబీఐని ఆదేశించింది. ఈ నెల 30 లోగా దర్యాప్తు పూర్తి చేయాలని కూడా సుప్రీం ఆదేశించింది. ఈ పరిస్థితుల్లో దర్యాప్తు సంస్థ సీబీఐపై ఎలాంటి నియంత్రణ లేకుండా స్వేచ్ఛగా పనిచేసేలా చూడాలి. కానీ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు దర్యాప్తునకు అవరోధం కల్గించేలా ఉన్నాయని సిద్దార్థ లూథ్రా వాదించారు. ఈ సందర్భంగా అవినాశ్ లాయర్‌పై సుప్రీంకోర్ట్ ప్రశ్నల వర్షం కురిపించింది.

# గజ్వేల్ అభివృద్ధి 60 ఏళ్ల ముందుకు



(మొదటి పేజీ తరువాయి) గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి, పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. గజ్వేల్‌కు సీఎం కేసీఆర్ రింగ్‌రోడ్డు, పార్కులు, రైల్వేస్టేషన్, డ్యామ్‌లను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఒకప్పుడు గజ్వేల్‌లో యాసంగిలో 7 వేల ఎకరాలు సాగు అయ్యేది.. ఇప్పుడు 17 వేల ఎకరాలను సాగు చేస్తున్నారు. 60 ఏండ్ల వెనుకకు ఉన్న గజ్వేల్‌ను 60 ఏండ్ల ముందుకు కేసీఆర్ తీసుకెళ్లారు. తెలంగాణ రాకముందు సిద్ధిపేటలో ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో ఆనాడు రైతులు, చేనేత కార్మికులు చనిపోతే పక్క రాష్టల నుండి విలేకరులు వచ్చి వార్తలు రాసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. దేశంలో మార్పు కోసం మన కేసీఆర్ బయల్దేరారు.. మన నినాదం ఒక్కటే.. అది రైతు నినాదం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గులాబీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తుంది తప్ప ఢిల్లీ పెద్దలకు కాదని చెప్పారు.రాష్టంలో తనకు తెలిసి పార్టీలను రెండు పర్యాయాలు నిలబెట్టిన వాళ్లలో ఒకరు నందమూరి తారకరామారావు, మరొకరు సీఎం కేసీఆర్ అని మంత్రి హరీష్ రావు ప్రశంసల వర్షం గుప్పించారు సీఎం కేసీఆర్ దేశంలో మార్పు కోసం తీసుకువచ్చేందుకు బయలు దేరారని చెప్పారు. మన నినాదం ఒక్కటేనని, అదే రైతు నినాదమని తెలిపారు. తమ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తుందే తప్ప ఢిల్లీ పెద్దలకు కాదని ఆయన స్పష్టం చేశారు. నిజాలను ఎప్పుడూ ప్రజల ముందు పెట్టాలని ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారన్న మంత్రి.. తాను తెలంగాణ రాక ముందు సిద్ధిపేటలో ఎమ్మెల్యేగా ఉన్నరోజుల్లో రైతులు, చేనేత కార్మికులు చనిపోతే పక్క రాష్ట్రాల నుండి విలేకరులు వచ్చి వార్తలు రాస్తుండేనని గుర్తు చేసుకున్నారు. మునుపు గణెలిష్ నిమర్జనాలు, బతుకమ్మ పండుగలు వస్తే ఏ చెరువులో వేయాలో తెల్వక పోతుండేనని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ అభివృద్ధి గజమాల లాంటిదన్న మంత్రి హరీష్ స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం: మంత్రి




సూర్యాపేట,**ఏప్రిల్21(సమసమాజం):** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని , యాసంగిలో పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతమయ్యాయని వివరించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ యస్ మండలం కంద గట్ల, గట్టికల్లు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతమయ్యాయని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్(అఓ ఐఅఖీ) ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా7,031 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకుగాను 1131 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ, నిజామాబాద్ జిల్లాలో నుంచి సేకరించినట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమయ్యే గన్నీ బ్యాగులు, మాయిశ్చర్ మిషన్లు, వేయింగ్ మిషన్లతో పాటు హమాలీలను సమకూర్చేందుకు అధికార యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, ఎంపీపీ మర్ల స్వర్ణలతా చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# పేపర్ లీకేజ్ కేసులో మరో కీలక పరిణామం




(మొదటి పేజీ తరువాయి)ఎగ్జామ్ పేపర్ ను కొడుకు జనార్దన్ కోసం మైసయ్య రెండు లక్షల రూపాయలను ఇచ్చి కొన్నాడు. తండ్రి, కొడుకులను అరెస్ట్ చేసిన అధికారులు రిమాండ్ కు తరలించారు. కాగా ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 19 మంది అరెస్ట్ అయ్యారు. .450 మందిని విచారించారు. మరోవైపు పేపర్ లీకేజీ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఇప్పటికే సిట్ నుంచి వివరాలు అందించాలని కోర్టును ఆశ్రయించిన ఈడీ..తాజాగా నిందితులను కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ప్రధాన నిందితులైన ప్రవీణ్, రాజశేఖర్ లను కస్టడీకి ఇస్తూ అనుమతి ఇచ్చింది. అయితే వారిని చంచల్ గూడ జైల్లోనే విచారించాలని కోర్టు సూచించగా అక్కడే అధికారులు విచారించారు. ఈ విచారణలో కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

## ఆ పరీక్షలను వారమైనా వాయిదా వేయాలి: ప్రవీణ్

(మొదటి పేజీ తరువాయి) రాస్తారని సీఎం కేసీఆర్‌ను ఆయన ప్రశ్నించారు. వేలాది మంది నిరుద్యోగులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నా మీకు చీమ కుట్టినట్టుగా కూడా లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ఇవ్వనందునే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కేసీఆర్ ఫెయిల్డ్ తెలంగాణ అనే హ్యాష్ ట్యాగ్ ను జత చేశారు.

# విదేశాలకు వెళ్లే వారికి అండగా పోలీస్ శాఖ



(మొదటి పేజీ తరువాయి) సుధీర్ కుమార్ మీనా, అడిషనల్ డీజీలు అభిలాష బిస్త్, సంజయ్ కుమార్ జైన్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తదితర సీనియర్ అధికారులు హాజరయ్యారు. సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకు వివిధ వృత్తుల్లో నిపుణులైన వారిని పంపించడంలో ఇండియా అగ్రస్థానంలో ఉండగా, దీనిలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర వహిస్తోందని తెలిపారు. ప్రధానంగా నర్సింగ్, పారా మెడికల్ రంగాల్లో సుశిక్షుతులైన మ్యాన్‌పవర్‌ను విదేశాలకు ముఖ్యంగా మధ్య ప్రాచ్య దేశాలకు, యూరోపియన్ దేశాలకు పంపించడంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. అయితే, ఇదేసమయంలో కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్ తదితర జిల్లాల నుండి వివిధ పనుల నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు, ఏజెంట్లు చేసే మోసాలకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కువైట్, సౌదీ అరేబియా, మలేషియా, దుబాయ్‌కు వెళ్లే ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాలు, నిరక్షరాస్యులు ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నారని వెల్లడించారు. ఇటీవల కువైట్‌కు వెళ్లి మోసపోయిన మూడు కేసులను విదేశీ మంత్రిత్వ శాఖ దృష్టికి తెలంగాణ పోలీస్ శాఖ తీసుకెళ్లిందని గుర్తుచేశారు. ఇదేవిధమైన మోసాల గురించి, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కూడా విదేశీ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లిందని చెప్పారు. అయితే, రాష్ట్రంలో గుర్తింపు లేని విదేశీ నియామక సంస్థలు, అక్రమ నియామక సంస్థలు, టూరిస్ట్ ఏజెన్సీలపై గట్టి నిఘా ఉంచామని అంజనీ కుమార్ పేర్కొన్నారు. భారత విదేశీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఔసాఫ్ సయీద్ మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధి అవకాశాల పేరిట తగు అనుమతులు లేకుండా అక్రమంగా విదేశాలకు పంపే ఏజెన్సీలకై కఠిన చర్యలు చేపట్టేందుకు గాను ప్రస్తుతం అమలులో ఉన్న 1983 ఇమ్మిగ్రేషన్ చట్టం స్థానంలో సరికొత్త చట్టాన్ని ప్రవేశ పెడుతున్నట్టు వెల్లడించారు. ఈ చట్టానికి తగు సలహాలు, సూచనలు అందించేం దుకు రాష్ట్రాలకు కూడా పంపించనున్నట్టు తెలిపారు. గత సంవత్సరం ఇండియా నుండి 3.70 కార్మికులు వివిధ దేశాలకు వలస వెళ్లారని, వీరిలో కొందరు అక్రమంగా వెళ్ళినవారు, ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారున్నారని వెల్లడించారు. దక్షణాది రాష్ట్రాలైన కేరళ, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణతో పాటు పంజాబ్ రాష్టాల నుండి వలస వెళ్లిన మహిళలు ఎక్కువగా మోసాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రధానంగా విజిటింగ్ వీసాలపై గల్ఫ్ దేశాలకు అక్రమంగా వెళ్తున్నారని అన్నారు. అయితే, వీరిని అక్రమంగా ఏ ఏజెంట్లు, ఎవరు పంపిస్తున్నారనే సమాచారంపై పోలీస్ శాఖ దృష్టి సాధించాలని కోరారు. పాస్ పోర్ట్ వెరిఫికేషన్ అత్యంగా వేగంగా చేయడంలో తెలంగాణా రాష్ట్రం ముందంజలో ఉండడం పట్ల కేంద్ర కార్యదర్శి అభినందించారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 82 అనధికార, రిజిస్టర్ లేని రిక్రూటింగ్, కన్‌సల్టెన్సీ ఏజెన్సీలుండగా వీటిలో 52 హైదరాబాద్‌లోనే ఉన్నాయని తెలిపారు. మోసాలకు పాల్పడే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టాల్లో మార్పులు తేవాలని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణా టామ్ కోమ్ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి, రీజనల్ పాస్ పోర్ట్ అధికారి బాలయ్య, సంజయ్ అవస్థి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నరబలి కలకలం



(మొదటి పేజీ తరువాయి) జెండర్ బాలుడిని మర్డర్ చేసి ఆటో డ్రైవర్ సహాయంతో నాలాలో పడేశాడన్నారు. అబ్దుల్ వాహీద్‌ని నరబలి కాదని.. ÷నాన్షియల్ గొడవల వల్ల మర్డర్ జరిగిందని డీసీపీ వెల్లడించారు. చిన్నారి డెడ్ బాడీని నాలాలో గుర్తించామన్నారు. బాలుడు ఇమ్రాన్ ఇంటికి ఆడుకోవడానికి వెళ్లాడన్నారు. సదరు ట్రాన్స్ జెండర్.. ఇంట్లో బాలుడిని చంపేసి బకెట్‌లో డెడ్ బాడీని పెట్టి.. గోనె సంచిలో నాలాకి తీసుకెళ్లిందని డీసీపీ శ్రీనివాసరావు వివరించారు. గురువారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటి వచ్చిన అబ్దుల్ వహీద్ అనే బాలుడు నమాజ్ చేసేందుకు బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న ఇమ్రాన్ అనే హిజ్రా పిలవడంతో బాలుడు ఆమెతో కలిసి వెళ్లాడు. వీరిద్దరు కలిసి వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. అయితే కాసేపటికే బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాత్రి వెతికినప్పటికీ బాలుడి ఆచూకి లభించలేదు.రాత్రి సమయంలో ఓ చోట క్షుద్రపూజలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న తల్లిదండ్రులు, స్థానికులు అక్కడకు వెళ్లి చూడగా పూజలు జరిగినట్లు గుర్తించారు. గురువరాం చాలా అరుదైన అమవాస్య కావడంతోనే ఈ పూజలు జరిగినట్లు గుర్తించారు. అనుమానంతో బాలుడి కోసం తీవ్రంగా గాలించగా... పక్కనే ఉన్న నాలాలో బాలుడి మృతదేహం లభించింది. అయితే అప్పటికే హిజ్రా ఇమ్రాన్ పరారీలో ఉంది. దీంతో బాలుడి మృతికి అతనే కారణమంటూ హిజ్రా ఇంటిపై స్థానికులు దాడి చేసి ధ్వంసం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనతో అల్లాదున్ కోటి ఏరియా ప్రాంతంలో రాత్రంతా ఉద్రిక్తత చోటు చేసుకుంది. తెల్లవారితే రంజాన్ పండుగ జరుపుకోనున్న సమయంలో బాలుడు ఈ విధంగా చనిపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇమ్రాన్ ఒక్కడేనా ఇంకెవరైనా సహాయం చేశారా అనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే రంజాన్ పండుగ వేళ ఈ విషాదం చోటు చేసుకోవడంతో బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 23న చేవెళ్లలో అమిత్ షా సభ

## అంతకుముందే ఆర్ఆర్ఆర్ టీమ్‌తో భేటీ

హైదరాబాద్,**ఏప్రిల్21(సమసమాజం):** కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా ఏప్రిల్ 23వ తేదీన చేవెళ్లకు రానున్నారు. ఈనెల 23న లక్ష మందితో చేవెళ్లలో బీజేపీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. చేవెళ్ల బహిరంగ సభకు 'విజయ సంకల్ప సభ'గా నామకరణం చేశారు. చేవెళ్ల సభను విజయవంతం చేసి తీరుతామని ఇప్పటికే ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 23 ఆదివారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. సాయంత్రం 4 నుంచి 4 గంటల 30 నిమిషాల వరకు ఆస్కార్ అవార్డు విన్నర్స్ ఆర్ఆర్ఆర్ మూవీ టీం సభ్యులతో సమావేశంకానున్నారు. సాయంత్రం 4 గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల 10 నిమిషాల వరకు బీజేపీ ముఖ్య నేతలతో సమావేశంకానున్నారు. సాయంత్రం 6 గంటలకు చేవెళ్ల సభకు అమిత్ షా హాజరుకానున్నారు. రాత్రి 7 గంటల వరకు అంటే గంట పాటు సభలో ఉండనున్నారు. రాత్రి 7 గంటల 45 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 7 గంటల 50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరుగుప్రయాణం అవుతారు.

# మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

## కొత్త వేరియంట్‌పై భయాలు

## అందరూ జాగ్రత్తలు పాటించాల్సిందే

న్యూఢిల్లీ,**ఏప్రిల్21(సమసమాజం):** దేశంలో థర్డ్‌వేవ్ ముగిసి సాధారణ పరిస్థితులు నెలకొంటున్న వేళ మరో వేరియంట్ మళ్లీ భయపెడుతోంది. దీనిని ఫోర్త్‌వేవ్ అంటూ భయపడుతున్నారు. ఇటీవల ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కేసులు పెరగగడం కూడా ఆందోలన కలిగిస్తోంది. అత్యంత ప్రమాదకరమైన వేరియంట్‌గా భావిస్తున్న కరోనా కొత్త వేరియంట్ ఇప్పుడు వణికిసోంది. ఈ వేరియంట్ కేసులు భారత్‌లోనూ క్రమంగా పెరుగుతుండటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. కరోనా కొత్త వేరియంట్ ఒమైక్రాన్ ప్రమాదకరమైనదే అయినా పెద్దగా మరణాలు సంభవించలేదు. దీంతో థర్డ్‌వేవ్ ముగిసింది. మహమ్మారి పునరాగమనం విషయంలో సంసిద్ధత కొరవడింది. అలాగే ఈ వేరియంట్ తీవ్రతను అర్థం చేసుకోవడానికి ఇంకా కొంత సమయం పడుతుందని అంటోంది. కాబట్టి టీకాల విషయంలో అనుమానాలు వీడాలి. బాధ్యతారాహిత్యం అంతకన్నా మంచిది కాదు. కొవిడ్ నియమాలు పాటిస్తే ముప్పు నుంచి బయటపడవచ్చని భారత ప్రభుత్వం చెపుతోంది. కాబట్టి భయాలు వీడి జాగ్రత్తలు పాటించాల్సి ఉంది.

# తెలంగాణలో బిజెపికే భవిష్యత్

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఎప్పటికనా కలుస్తాయి

## పొంగులేటి, జూపల్లిల కోసం ప్రయత్నిస్తున్నాం: ఈటెల



హైదరాబాద్,**ఏప్రిల్21(సమసమాజం):** బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జూపల్లి కృష్ణారావులతో వంద శాతం సంప్రదింపులు జరుపుతున్నామని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. వారిని పార్టీలో చేరేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో పురోగమిస్తున్న పార్టీ బీజేపీ మాత్రమేనని.. ఎక్కడ రాజకీయ భవిష్యత్ ఉంటే ఆపార్టీలోనే నాయకులు చేరుతారన్నారు. సీఎం కేసీఆర్ పై పోరాడేది.. ప్రభుత్వంలోకి వచ్చేది బీజేపీయేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వేర్వేరు కాదని.. ఎన్నికల ముందైనా.. తర్వాతైనా రెండు పార్టీలు కలుస్తాయని ఈటల రాజేందర్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీఎం కేసీఆర్ రూ. 25 కోట్లు పంపించారన్నారు. పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా చేవేళ్ళ సభలో పాల్గొంటారని, దేశంలోని అన్ని పార్టీలకు ఎన్నికల ఖర్చు భరించేంత వేల కోట్లు ఎలా వచ్చాయో ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# పవిత్రతకు ప్రతిరూపం రంజాన్



(మొదటి పేజీ తరువాయి) కోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది లోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజూ సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్ తో మొదలై ఇఫ్తార్‌తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్‌లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున భుజించడాన్ని సహర్ అంటారు. ఫజర్ నమాజ్‌కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకోవచ్చు. ఇదే సహర్‌లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. సాధారణంగా అంత తెల్లవారుజామున ఆహారం తీసుకోవాలని అనిపించదు. కానీ, సహర్ భుజించకపోతే నిస్సత్తువ ఆవహిస్తుంది. దైవారాధనలో ఏకాగ్రత సడలుతుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహా యింపు ఉంటుంది. అయితే బాలింతలు, ప్రయాణంలో ఉన్నవారు ఆ తర్వాత వీటిని ఆచరించాల్సి ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి. ఇకపోతే ఖురాన్ ఘనమైన రాత్రిలో అవతరింపజేశారు. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతిఆజ్ఞను తీసుకొని అవతరిస్తారు. ఆ రాత్రి తెల్లవార్లూ పూర్తిగా శాంతి, శ్రేయాలే అవతరిస్తుంటాయి. ప్రవక్త ముహమ్మద్‌కు వినిపించిన దైవవాణి ఇది. అది వినిపించిన రాత్రి మరేదో కాదు లైలతుల్ ఖద్ర్. అదృష్ట, దురదృష్టాల నిర్ణయాల అమలుకు అల్లాహ్ దైవదూతలకు ఫర్మానాలు అందజేసే రాత్రి ఇది. పవిత్రమైన 'లైలతుల్ ఖద్ర్' అనే మాటలో లైల్ అంటే రాత్రి అని అర్థం. ఖద్ర్ అంటే అదృష్టం, భాగ్యం. సృష్టిలోని సర్వరాశుల విధిరాత ఈ రాత్రే లిఖిస్తారని నమ్మకం. అందుకే దీనిని లైలతుల్ ఖద్ర్ అని వ్యవహరిస్తారు. ఖద్ర్ అంటే శ్రేష్ఠమైన అని మరో అర్థం ఉంది. అందుకే దీనిని శ్రేష్ఠమైన రాత్రిగా కూడా అభివర్ణించారు. ఖద్ర్ అంటే ఇరుకు అనే భావం ఉంది. ఈ రాత్రి దైవదూతలతో భూలోకమంతా కిక్కిరిసి పోతుందట. సౌభాగ్య, దౌర్భాగ్యాల నిర్ణయం జరిగే రాత్రి ఇదని విశ్వాసం. అందుకే దీనిని మహత్పూరకమైన, గౌరవాదరణల రాత్రి అని ఖురాన్ విశదీకరించింది. శ్రేష్ఠమైన రాత్రిని అందరూ అన్వేషించాలని సూచించారు ప్రవక్త. రంజాన్ నెలలో చివరి పది రోజులు ఆయన మసీదులోని నాలుగు గోడలకే పరిమితం అయ్యేవారు. పూర్తిగా దైవారాధనలో మునిగిపోయేవారు. ఇలా పది రోజులు మసీదులోనే గడపడాన్ని 'ఏతికాఫ్' అంటారు. లైలతుల్ ఖద్ర్‌లో పూర్ణ విశ్వాసంతో, దైవం ప్రసాదించే ప్రతిఫలాన్ని ఆశించి ఆరాధన చేసిన వారి గత అపరాధాలన్నిటినీ దైవం క్షమిస్తాడు అని ప్రవక్త ఉపదేశించారు. అందుకు అనుగుణంగా రంజాన్ చివరి పదిరోజులు ముస్లింలు ఏతికాఫ్ పాటిస్తారు. ఖురాన్ పారాయణం చేస్తారు. రాత్రంతా దైవారాధనలో గడుపుతారు. పండుగ రోజున తలస్నానం చేయడం, సుగంధ ద్రవ్యాలు పూసుకోవడం, కొత్త దుస్తులు ధరించడం ఉత్తమం. ఇది మహా ప్రవక్త వారి ఆచరణ విధానం. పట్టణంలో లేక గ్రామం వెలుపల ఒక బహిరంగ ప్రదేశంలో ఈద్ నమాజ్ చెయ్యడం ఉత్తమం. ఈదుల్ ఫిత్ర్ నమాజ్‌కు ముందు కొన్ని ఖర్జూర పండ్లు తిని వెళ్ళాలి. నమాజ్‌కు వెళ్ళే సమయంలో తక్బీర్ చదువుతూ ఈద్గాహ్‌కు చేరుకోవాలి. నమాజ్ చదివిన తరువాత సలాములు చేస్తూ, పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్సాహంగా, ఉల్లాసంగా బంధు, మిత్రులతో గడపాలి. ఎలాగైతే రంజాన్ నెలవంకను చూసి మనం ఉపవాసాలు ఉండడం మొదలుపెడతామో, అలాగే షవ్వాల్ నెలకు చెందిన నెలవంకను చూడగానే ఉపవాసాలను ఆపేసి, మరుసటి రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగను జరుపుకోవాలి.ఎవరైతే పుణ్య ఫలాపేక్షతో ఈ రెండు పండుగుల రాత్రులూ దైవారాధనలో గడుపుతారో– వారి హృదయాలూ, ఇతరుల హృదయాలూ నిర్జీవమైపోయినప్పుడు కూడా సజీవంగా ఉంటాయని దైవప్రవక్త సెలవిచ్చారు.

# కంటివెలుగు అద్భుత కార్యక్రమం

## అబ్దిదారులకు కంటి అద్దాల పంపిణీ

నల్లగొండ,**ఏప్రిల్21(సమసమాజం):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం అద్భుతమైన కార్యక్రమమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఈ పథకం పేద ప్రజలకు గొప్ప వరమని తెలిపారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కంటి వెలుగు పథకంలో భాగంగా తనకు మంజూరైన అద్దాలను ఆరోగ్య లబ్దిదారులకు గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను సీఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్నదని వెల్లడించారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరేనని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన అద్దాలను కూడా ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. కంటి వెలుగు పథకాన్ని ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ కొనియాడరని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి గుర్తుచేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు.

# 18కోట్లతో కొన్నా..అనుభవాన్ని కొనలేకపోయారు



పంజాబ్‌పై ఓటమికి అతనే కారణం

శామ్ కరన్‌పై సెహ్వాగ్‌పై విమర్శలు

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సమసమాజం): ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ జట్టు బలమంతా ఆ జట్టు కెప్టెన్ శిఖర్ ధవన్ లోనే ఉన్నట్టు తేలిపోయింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో ధవన్ లేకుండా బరిలోకి దిగిన ఆ జట్టు 175 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక ఓటమి పాలైంది. 150 పరుగులకే కుప్ప కూలింది. ధవన్ గైర్హాజరీలో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టిన శామ్ కరన్ జట్టులో స్ఫూర్తినింపడంలో విఫలమయ్యాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో జట్టు దారుణంగా విఫలమైంది. స్వయంగా శామ్ కరన్ కూడా బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. 12 బంతుల్లో 10 పరుగులు మాత్రమే చేసి రనౌట్ అయ్యాడు. ఈ ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ ను పంజాబ్ జట్టు వేలంలో రూ. 18.50 కోట్లకు దక్కించుకుంది. 24 ఏళ్ల కరన్ మంచి ఆల్‌రౌండరే. కాకపోతే అనుభవం మాత్రం అంతంతే. ధవన్ గైర్హాజరీలో కరన్ జట్టును నడిపించినప్పటికీ అనుభవ లేమి కొట్టొచ్చి నట్టు కనిపించింది. మ్యాచ్ సందర్భంగా శామ్ తీసుకున్న నిర్ణయాలతోపాటు రనౌట్ కావడంపై టీమిండియా మాజీ బ్యాటర్ సెహ్వాగ్ తీవ్రంగా స్పందించాడు. శామ్ కరన్‌ను రూ. 18 కోట్లు పెట్టి కొననైతే కొన్నారు కానీ, అనుభవాన్ని మాత్రం కొనలేకపోయారని అన్నాడు. అనుభవం అనేది ఆడితేనే వస్తుందని అన్నాడు. రూ. 18 కోట్లు పెట్టి కొన్నారు కాబట్టి మ్యాచ్‌లను అతడు గెలిపించేస్తాడని అనుకుంటామని, కానీ అతడికి ఇప్పటికీ తగినంత అనుభవం లేదని సెహ్వాగ్ తేల్చి చెప్పాడు. మరీ దారుణంగా రనౌట్ అయ్యాడని, అక్కడసలు పరుగు తీయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించాడు. కెప్టెన్‌గా చేస్తున్నప్పుడు క్రీజులో నిలబడి మ్యాచ్‌ను చివరి ఓవర్ వరకు తీసుకెళ్లగలగాలని అన్నాడు. అనుభవలేమి కారణంగా చివరికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని సెహ్వాగ్ విమర్శించాడు. బెంగళూరు చేతిలో ఓటమితో పంజాబ్ కింగ్స్ జట్టు పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి పడిపోయింది. ఇప్పటి వరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ ఖాతాలో మూడు విజయాలు, మూడు పరాజయాలు ఉన్నాయి. ధవన్ త్వరలోనే జట్టులోకి వస్తాడని, జట్టు మళ్లీ గాడిన పడుతుందని పంజాబ్ ఫ్రాంచైజీ ఆశగా ఉంది.

# బంతి ఇంకా స్వింగ్ అవుతోంది

**కోహ్లిని హెచ్చరించిన సచిన్**

**ట్విట్టర్ వేదికగా 2011 అనుభవాలను పంచుకున్నలిటిల్ మాస్టర్**



ముంబై,ఏప్రిల్21(సమసమాజం): ఆటకు వీడ్కోలు పలికిన లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఐపీఎల్ 16వ సీజన్‌లో సందడి చేస్తున్నాడు. ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్‌గా సేవలందిస్తున్న అతను ట్విట్టర్ వేదిక గా అభిమానులతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా.. ఈ లిటిల్ మాస్టర్ తన కెరీర్‌లో ముఖ్యమైన సంఘటన గురించి ఆసక్తికర విషయం వెల్లడించాడు. '2011 వన్డే వరల్డ్ కప్ ఫైనలో ఔటయ్యాక విరాట్ కోహ్లీతో ఏం చెప్పారు?' అని ఒక ఫ్యాన్ సచిన్‌ను అడిగాడు. అందుకు 'బంతి ఇంకా స్వింగ్ అవుతంది' అని చెప్పాను అని సచిన్ తెలిపాడు. సొంత గడ్డపై శ్రీలంకతో జరిగిన ఫైనల్లో సచిన్ 18 పరుగులకే ఔటయ్యాడు. లసిత్ మలింగ బౌలింగ్‌లో కీపర్ కుమార సంగక్కరకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. పెవిలియన్ వెళ్తున్న అతను మైదానంలోకి వస్తున్న కోహ్లీతో బంతి స్వింగ్ అవుతుందని చెప్పాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లి 35 రన్స్ కొట్టాడు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 274 రన్స్ కొట్టింది. మహేల జయవర్ధనే(103) సెంచరీతో చెలరేగాడు. ఆ తర్వాత గౌతం గంభీర్(97), కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ (91 నాటౌట్) ధనాధన్ ఆడారు. ధోనీ సిక్స్ కొట్టి మ్యాచ్ ముగించాడు. దాంతో భారత్ ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. రెండోసారి వరల్డ్ కప్‌ను ముద్దాడింది. 1983లో కపిల్ దేవ్ సారథ్యంలో టీమిండియా మొదటిసారి వన్డే వరల్డ్ కప్ అందుకుంది. లార్డ్స్ మైదానంలో జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ వెస్టిండీస్‌ను చిత్తు చేసి విజేతగా నిలచింది.

## బోణీ కొట్టిన ఢిల్లీ క్యాపిటల్స్

ఒంటిచేత్తో గెలిపించిన కెప్టెన్ వార్నర్

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సమసమాజం): వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిన ఢిల్లీ క్యాపిటల్స్ ఎట్టకేలకు ఐపీఎల్‌లో బోణీ చేసింది. ఛేజింగ్‌లో కెప్టెన్ డేవిడ్ వార్నర్ (41 బాల్స్‌లో 11 ఫోర్లతో 57) రాణించడంతో.. గురువారం జరిగిన మ్యాచ్‌లో డీసీ 4 వికెట్ల తేడాతో కోల్‌కతా పై నెగ్గింది. వర్షం వల్ల ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 127 రన్స్‌కు ఆలౌటైంది. జేసన్ రాయ్ (39 బాల్స్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 43), రసెల్ (31 బాల్స్‌లో 1 ఫోర్, 4 సిక్స్‌లతో 38) మినహా మిగతా వారు నిరాశపర్చారు. గత మ్యాచ్‌ల్లో నిరాశపర్చిన ఢిల్లీ బౌలర్లు ఈసారి మాత్రం అద్భుతం చేశారు. పేసర్ ఇషాంత్ శర్మ (2/19)తో పాటు అన్రిచ్ (2/20), అక్షర్ పటేల్ (2/13), కుల్దీప్ (2/15) అంచనాలను అందుకున్నారు. ఓపెనింగ్‌లో రాయ్ నిలకడగా ఆడినా.. రెండో ఎండ్‌లో లిటన్ దాస్ (4), వెంకటేశ్ అయ్యర్ (0), నితీష్ రాణా (4), మన్‌దీప్ సింగ్ (12), రింకూ సింగ్ (6), సునీల్ నరైన్ (4) ఘోరంగా ఫెయిలయ్యారు. దీంతో నైట్‌రైడర్స్ 70 రన్స్‌కే ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో రసెల్, రాయ్ ఏడో వికెట్‌కు 23 రన్స్ జత చేశారు. చివర్లో అనుకూల్ రాయ్ (0), ఉమేశ్ (3), వరుణ్ (1) నిరాశపర్చారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకన్న ఢిల్లీ.. కోల్ కతాను కట్టడిచేసింది. నిర్ణీత 20 ఓవర్లలో కోల్ కతా 9 వికెట్లు కోల్పోయి.. 127 పరుగులు చేసింది. కోల్ కతా బ్యాట్స్ మెన్ లో ఓపెనర్ జేసన్ రాయ్ (43, 39 బంతుల్లో) మినహా మిగిలిన బ్యాట్స్ మెన్ అంతా ఫెయిల్ అయ్యారు. మన్ దీప్ సింగ్ (12, 11 బంతుల్లో), రస్సెల్ ( 38, 31 బంతుల్లో) చివరి ఓవర్లలో ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది.

# విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మకు ట్విట్టర్ షాక్

ప్రొఫైల్ పక్కన బ్లూ టిక్ మాయం



న్యూఢిల్లీ,ఏప్రిల్21(సమసమాజం): ఇండియా క్రికెట్ త్రయం విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మకు ట్విట్టర్ షాకిచ్చింది. ఈ ఉదయం తమ ట్విట్టర్ ఖాతాలను చూసుకున్న వీరు ముగ్గురు ఏదో తేడాను గమనించారు. ఆ వెంటనే వారికి అర్థమైంది.. తమ ప్రొఫైల్ పక్కన ఉండాల్సిన బ్లూటిక్ మాయమైందని. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ట్విట్టర్ పగ్గాలు అందుకున్న తర్వాత మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ట్విట్టర్ వెరిఫైడ్ బ్లూటిక్ కావాలనుకున్నవారు సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందేనని మస్క్ తొలుత ప్రకటించారు. అయితే, ధోనీ, రోహిత్, కోహ్లీ, ఇతర ట్విట్టర్ యూజర్లు సబ్‌స్క్రిప్షన్ తీసుకోలేదు. ఫలితంగా వారి ప్రొఫైల్స్ నుంచి తాజాగా బ్లూటిక్ ఎగిరిపోయింది. వెరిఫైడ్ బ్లూటిక్ కోసం యూజర్లు డబ్బులు చెల్లించాల్సిందేనని, చెల్లించని వారి ప్రొ÷ల్స్ నుంచి బ్లూటిక్ మార్క్‌ను తీసేస్తామని ట్విట్టర్ ఇటీవల తెలిపింది. అంతకుముందు వెరిఫికేషన్ టిక్ ఇవ్వడానికి వేరే కారణం ఉందని కూడా పేర్కొంది. కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ, ఇతర క్రికెటర్లకు ఉన్న 'లెగసీ బ్లూటిక్' కారణంగా ట్విట్టర్‌లో వారు మరింతగా దూసుకుపోతున్నారు. అయితే, శుక్రవారం ఉదయం వారి ప్రొ÷ల్స్ నుంచి అకస్మాత్తుగా అవి మాయమయ్యాయి. ట్విట్టర్ మస్క్ చేతికి చిక్కాక బ్లూటిక్ పెయిడ్ సర్వీస్‌గా మారింది. యూజర్లకు బ్లూటిక్ కావాలంటే ఇండియాలో అయితే నెలకు రూ. 900 సమర్పించుకోవాల్సిందే. అదే వెబ్‌లో అయితే ఈ ఫీజు నెలకు రూ. 650గా ఉంది. రూ. 6,800 చెల్లించి ఏడాది పాటు ట్విట్టర్ ప్రీమియం సేవలను పొందొచ్చు. అంటే నెలకు దాదాపుగా రూ. 566 పడుతుందన్నమాట. అయితే, ఈ ఎ÷-లాన్ వెబ్‌కు మాత్రమే పరిమితం. అదే అమెరికాలో అయితే నెల 11 డాలర్లు, వెబ్‌కి అయితే 8 డాలర్లు చెల్లించాలి. వార్షిక ప్లాన్ ధర 84 డాలర్లు. ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు తదితరులకు ట్విట్టర్ గతంలో తనంత తానుగానే బ్లూటిక్ ఇచ్చేది. అయితే, ఇప్పుడు దానిని ఎవరైనా కొనుగోలు చేసుకోవచ్చు. ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రైబర్లు 4 వేల కేరెక్టర్ల వరకు టెక్ట్స్ పంపించుకోవచ్చు. అదే, ఇతరులు మాత్రం 280 కేరెక్టర్లకు మించి పంపలేరు. అంతేకాదు, బ్లూ సబ్‌స్క్రైబర్లు 60 నిమిషాల నిడివి ఉన్న వీడియో లేదంటే 2జీబీ వరకు ఉన్న వీడియోను కూడా పంపుకోవచ్చు.

## వన్డేల్లో వేగంగా 100 వికెట్లు పడగొట్టిన సందీప్

న్యూఢిల్లీ,ఏప్రిల్21(సమసమాజం): నేపాల్ యంగ్ బౌలర్ వన్డేల్లో సరికొత్త రికార్డు సృష్టించాడు. లెగ్ స్పిన్నర్ సందీప్ లమిచానే వన్డేల్లో వేగంగా 100 వికెట్లు పడగొట్టాడు. 22 ఏళ్ల అతను 42 మ్యాచుల్లోనే ఈ ఫీట్ సాధించడం విశేషం. దాంతో, అఫ్గానిస్థాన్ టీ20 కెప్టెన్ రషీద్ ఖాన్ పేరిట ఉన్న ఐదేళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. సీసీ మెన్స్ ప్రీమియర్ కప్‌లో ఒమన్ జట్టుపై సందీప్ ఈ ఘనతకు చేరువయ్యాడు. రషీద్ 44 వన్డేల్లో 100 వికెట్లు తీశాడు. అతను 2018లో ఈ ఘనతకు చేరువయ్యాడు. అప్పటి నుంచి ఆ రికార్డు ఈ అఫ్గన్ కెప్టెన్ పేరు మీదే ఉంది. వన్డేల్లో వేగంగా 100 వికెట్లు తీసి సందీస్ దిగ్గజాలను దాటేశాడు. లెజెండరీ బౌలర్లకు ఈ ఫీట్ సాధించడానికి ఎన్ని మ్యాచ్‌లు పట్టిందో చూద్దాం. ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ 52 మ్యాచుల్లో ఈ ఫీట్ సాధించాడు. పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ సక్లాయిన్ ముస్తాక్ 53 వన్డేల్లో వంద వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ దిగ్గజం షేన్‌బాండ్, బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ 54 మ్యాచుల్లో వంద వికెట్ల క్లబ్‌లో చేరారు. క్రికెట్ ఆటతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న సందీప్‌పై గత ఏడాది చెరగని మచ్చ పడింది. దాంతో అతని కెరీర్ ప్రమాదంలో పడింది. అందుకు కారణం.. అతడు లైంగిక దాడి ఆరోపణల కేసులో జైలుకు వెళ్లాడు. దాంతో, అతడిపై నేపాల్ క్రికెట్ నిషేధం విధించింది. అయితే.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సందీప్‌పై నిషేధాన్ని ఎత్తి వేసింది. కానీ, కేసు మాత్రం నడుస్తూనే ఉంది. సందీప్




# గేమ్‌ఛేంజర్.. హై రేంజ్ మూవీ



**మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , సంచలన దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో భారీ స్థాయిలో నిర్మాత దిల్ రాజు నిర్మిస్తోన్న చిత్రం 'గేమ్ ఛేంజర్' . ఈ సినిమాపై ఎటువంటి అంచనాలు ఉన్నాయో తెలియంది కాదు. ఎన్ని అంచనాలైనా పెట్టుకోండి.. వాటిని మించేలా సినిమా ఉంటుందని అంటున్నారు.. ఈ చిత్ర మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' సినిమాపై మాట్లాడారు. గ్లోబల్ స్థాయిలో రామ్ చరణ్ ఇమేజ్‌ను పెంచేలానే ఈ సినిమా ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో మెగా ఫ్యాన్స్ ఆయన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. వీడియోలో సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ నెక్ట్స్ లెవల్ మూవీ. ప్రేక్షకులు ఆ సినిమా ఎలా ఉండాలని కోరుకుంటున్నారో.. అంతకంటే బాగుంటుంది. ఎన్ని అంచనాలైనా పెట్టుకోండి.. అంతకంటే గొప్పగా ఉంటుంది. సినిమా విడుదలైన తర్వాత అంతా ఇదే చెబుతారు. శంకర్‌గారు కూడా చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. డౌన్ టు ఎర్త్ పర్సన్. శంకర్‌గారి 'జెంటిల్‌మ్యాన్' సినిమా చూసి.. ఈ దర్శకుడితో లైఫ్‌లో ఒక్క ఫోటో దిగితే చాలు అనుకున్నాను. అలాంటి నాకు ఇప్పుడాయనతో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ బ్రహ్మాండంగా జరుగుతుంది. సినిమా చాలా గ్రాండియర్‌గా ఉంటుంది. ప్రతి షాట్ అద్భుతం అనేలా చిత్రీకరిస్తున్నారు. అది అనవసరమైన గ్రాండియర్ కాదు. అవసరమైన గ్రాండియర్.. కావాలని ఏదో ఖర్చు పెడుతున్నట్లుగా ఉండదు. ఆ షాట్‌కి అంత ఖర్చు అవసరం.. అంత మంది అవసరం. చాలా పెద్ద కథ.. స్టాం÷-రగ్ కాన్సెప్ట్‌తో వస్తున్నారు.. అని చెబుతూ.. సినిమాపై ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచేశారు. అయితే ఈ మధ్య వచ్చిన 'శాకుంతలం' విషయంలో కూడా సాయిమాధవ్ బుర్రా ఇలానే చెప్పుకొచ్చారు. గుణశేఖర్ ఆలోచన, సమంత నటన అద్భుతం అనేలా ఆయన చెప్పుకొచ్చారు. కానీ ఆ సినిమా ఫలితం ఏమిటో అందరికీ తెలిసిందే. అందుకే సినిమాకు ముందు ఏ రచయిత అయినా.. ఇలానే చెబుతారు. కానీ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకులు ఇచ్చే తీర్పే ÷నైల్. చూద్దాం.. శంకర్, చరణ్‌ల 'గేమ్ ఛేంజర్' బాక్సాఫీస్ వద్ద ఎటువంటి విజయాన్ని అందుకుంటుందో..? సాయిమాధవ్ బుర్రా మాటలు ఎంత వరకు నిజమవుతాయో?. అయితే 'గేమ్ ఛేంజర్' సినిమా విడుదలకు సంబంధించి ఇప్పటి వరకు మేకర్స్ ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది.

**మూఢనమ్మకాల పై కత్తికట్టిన విరూపాక్ష**





## ప్రేక్షకులను కట్టిపడేసాలా విరూపాక్ష

రుద్రవనం గ్రామ ప్రజలు ఎక్కువగా మూఢనమ్మకాలను నమ్ముతారు. ఆ ఊరి పూజారి (సాయిచంద్) ఆ వూర్లో ఏమి జరిగినా ఒక పుస్తకం తీసి అందులో ఏమి రాసి వుందో చూసి అలా చేస్తూ వుంటారు. ఆ పుస్తకం ఒక శాసనం వంటిది అన్నమాట. ఆ వూరికి సూర్య (సాయి ధరమ్ తేజ్) తరువాత వాళ్ళమ్మతో వస్తాడు. అక్కడ నందిని (సంయుక్తా మీనన్) ని చూసి ప్రేమలో పడతాడు. ఇంతలో ఆ వూరిలో విచిత్ర మరణాలు సంభవిస్తూ ఉంటాయి. పూజారి పుస్తకం చూసి ఆ ఊరిని అష్ట దిగ్బంధనం చెయ్యమంటాడు. అంటే ఎనిమిది రోజుల పాటు ఆ ఊర్లోకి ఎవరూ రాకూడదు, వూర్లో వున్నవాళ్లు బయటకి వెళ్ళకూడదు. సూర్య, అతని అమ్మగారు చాలా సంవత్సరాల తరువాత వచ్చారు కాబట్టి, వాళ్ళని ఊరి నుండి వెళ్ళిపోమంటారు. కానీ నందినిని ప్రేమిస్తున్న సూర్య ఊరి దాటిపోయి మళ్ళీ వస్తాడు. ఇంతకీ ఎందుకు మళ్ళీ ఊర్లోకి వచ్చాడు, నందినికి ఏమైంది, వూర్లో మరణాలు ఎందుకు సంభవించాయి, ఇవన్నీ తెలియాలంటే సినిమా చూడాల్సిందే. దర్శకుడు కార్తీక్ దండు తన మొదటి సినిమా 'విరూపాక్ష' తో ఒక విలక్షణమైన కథని ఎంచుకున్నాడు. చాలామంది తమ మొదటి కథని ఏదైనా రొమాంటిక్ కామెడీ, లవ్‌స్టోరీ, లేదా ఇంకో జానర్ లాంటివి చూసుకుంటారు, కానీ కార్తీక్ చిన్న సూపర్ నాచురల్, చేతబడి, క్షుద్రశక్తి లాంటివి వున్న కథని ఎంచుకున్నాడు. అయితే ఇలాంటివి చెప్పడం, రాయటం చాలా సులువు, కానీ అవన్నీ వెండితెర మీద చూపించటం కష్టం. కానీ కార్తీక్ తన కథని నమ్ముకున్నాడు కాబట్టి, దాని యధాతదంగా సస్పెన్స్ తో కూడిన, కాస్త భయం అలాగే కొన్ని అతీంద్రీయ శక్తులను కలగలిపి ప్రేక్షకుడిని ఎక్కడికో తీసుకెళ్లాడు.అయితే ఇప్పుడున్న కాలంలో ఇలాంటి అతీంద్రీయ శక్తులు, చేతబడులు లాంటివి ఉన్నాయా, నమ్ముతారా అన్నది పక్కన పెడితే, దర్శకుడు ఒక కథను ఎంచుకొని ప్రేక్షకుడిని ఎలా ఎంటర్ టైన్ చేసాడు అన్నదే ముఖ్యం. కార్తీక్ దండు అందులో సఫలం అయ్యాడు. సినిమా మొదటి నుంచి చివరి వరకు ఆద్యంతమూ ప్రేక్షకుడిని కట్టిపడేసినట్టు చేసాడు. ముఖ్యంగా రెండో సగం సినిమా అయితే ఇంకా చాలా బాగా చూపించడమే కాకుండా, ఏమవుతుంది చివరికి అన్నట్టుగా ప్రేక్షకుడికి బాగా ఆసక్తి గొలిపే విధంగా నేరేట్ చేసాడు. అయితే ఈ సినిమాకి కథనం కూడా అంతే ముఖ్యం. అది ప్రముఖ దర్శకుడు సుకుమార్ అందించటం విశేషం. అలాగే ఇలాంటి సినిమాలకి సాంకేతికత చాలా అవసరం. ఆ రెండూ కూడా సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్, ఛాయాగ్రహణం శాందత్ సైనుద్దీన్ ఇద్దరూ రెండు పిల్లర్స్‌లా నిలుచున్నారు. నేపథ్య సంగీతం ఈ సినిమా చూస్తున్న ప్రేక్షకుడి గుండెల్లో గుబులు రేపుతోంది, అంతలా ఉంటుంది. అలాగే ఈ కథని తన ఛాయాగ్రహణం ద్వారా ఇంకా బాగా చెప్పగలిగాడు. ఈ ఇద్దరూ ఈ సినిమాకి ఆయువుపట్టులా వుంటారు. సినిమాని తెరమీద ఆసక్తిగా చూపించాలంటే దానికి దర్శకుడు ప్రతిభ అవసరం. ఎందుకంటే అతని మైండ్ లో ఎటువంటి విజువలైజేషన్ వుందో అదే తెరమీద కనపడాలి. ఇందరి సహకారంతో తన కథని ప్రేక్షకుడు కుర్చీలో రెండున్నర గంటలు కూర్చునే విధంగా చేసిన దర్శకుడు కార్తీక్ దండు ప్రతిభ ఇక్కడ కనపడుతుంది. మొదటి సినిమాతో తన టాలెంట్ ని చూపించిన దర్శకుడు అభినందనీయుడు. చివరి అరగంట కథని అద్భుతంగా తెరకెక్కించాడు. అసలు ఇంతకీ ఆ మరణాలకు కారకులు ఎవరు, ఎందుకు చేస్తున్నారు, ఎవరు చేయిస్తున్నారు అన్నవి చివరి వరకూ సస్పెన్స్ బాగా కొనసాగించాడు దర్శకుడు. గ్రాఫిక్స్ కూడా అదిరిపోయాయి.

# తదుపరి సినిమా పుష్ప-2

## జగపతిబాబు కీలక ప్రకటన



ఫ్యామిలీ హీరోగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టుగా.. విలన్ గా వరుసగా సినిమాలు చేస్తున్న సీనియర్ స్టార్ జగపతిబాబు. తెలుగులోనే కాకుండా బాలీవుడ్ మరియు కోలీవుడ్‌లో కూడా జగ్గూ భాయ్ వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తాజాగా ఆయన నటించిన హిందీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో కనిపించాడు. ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా జగపతిబాబు ఒక జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ తన తదుపరి సినిమా పుష్ప 2 అంటూ క్లారిటీ ఇచ్చాడు. పుష్ప 1 లో కనిపించని జగపతిబాబు పుష్ప 2 లో కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా గత కొన్నాళ్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ విషయాన్ని స్వయంగా జగపతిబాబు క్లారిటీ ఇవ్వడంతో పుకార్లకు చెక్ పెట్టినట్లు అయ్యింది. సుకుమార్ దర్శకత్వంలో నటించడంను ఎప్పుడు కూడా ఆస్వాదిస్తాను అంటూ జగపతిబాబు పేర్కొన్నాడు. ఇక అల్లు అర్జున్ ను తాను 20 ఏళ్ల క్రితం ఒక జిమ్ లో చూశాను. ఆ సమయంలో అతడు అల్లు అరవింద్ గారి కుమారుడు అనే విషయం కూడా నాకు తెలియదు. జిమ్ లో అతడు కష్టపడుతున్న తీరు చూసి ఆశ్చర్యం వేసింది. తప్పకుండా మంచి భవిష్యత్తు ఉంది అనిపించింది. ఇప్పుడు పుష్ప తో పాన్ ఇండియా స్టార్ గా బన్నీ ఎదగడం ఆనందంగా ఉందని జగ్గూ భాయ్ కామెంట్స్ చేశాడు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in